# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 15 డిసెంబరు, 2025 | పేజీలు :04


## వృద్ధ ఓటరుతో మాట్లాడిన ఏసిపి కృష్ణ

### పోలింగ్ కేంద్రం వద్ద మానవీయ దృశ్యం



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ధర్మారం మండలం ఖిలా వనపర్తి పోలింగ్ కేంద్రానికి ఓటు వేయడానికి వచ్చిన వృద్ధురాలితో పెద్దపల్లి ఏసీపీ కృష్ణ వృద్ధురాలుని ఆప్యాయంగా పలకరించి ఓటు వేసావా, పోలింగ్ కేంద్రలోకి వెళ్ళడానికి పోలీస్ వారు సహాయం చేశారా, ఆరోగ్య పరిస్థితి బాగుందా అని మానవత్వంతో అడిగి తెలుసుకొన్నారు. పోలీసులు ఎప్పుడూ ప్రజలకు సహాయంగా ఉంటారని, ప్రజలందరూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏసీపీ కృష్ణ సూచించారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి: సిఐ



**ప్రజాపక్షం/రెబ్బెన :** గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని, గొడవలకు దిగితే కఠిన చర్యలు తప్పవని రెబ్బెన సిఐ సంజయ్ హెచ్చరించారు. ఆదివారం కొమురవెల్లి గ్రామపంచాయతీ పరిధిలో పర్యటించి ప్రజలకు, అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల్లో భద్రతాభావం కల్పించాలన్నారు. ఎవరైనా గొడవలకు దిగితే రౌడీ షీట్లు తెరుస్తామని స్పష్టం చేశారు. ప్రజలందరూ ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని, నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. గెలిచిన అభ్యర్థులు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు తీయకూడదని ఆదేశించారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడటం ప్రతి అభ్యర్థి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటకృష్ణ, కానిస్టేబుల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బోధన్‌లో బీరప్ప
# ఆలయ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలోని 18వ వార్డులో బీరప్ప ఆలయ వార్షికోత్సవాన్ని కుర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్వామి వారిని ప్ర టతిష్టించి సంవత్సరం పూర్తవడంతో మొదటి వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తెల్లవారుజాము నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి వారి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల సందడితో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో నిండిపోయింది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, శంకర్, పోశెట్టి, సాయిలు, రాజు, యువకులు పాల్గొన్నారు.




## పలువురిని పరామర్శించిన
# రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




**ప్రజాపక్షం/వేములవాడ టౌన్ :** ఇటీవల మరణించిన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం మాజీ ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణస్వామి తల్లి నాగుల లచ్చవ్వ,సంకెపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డవేణి మల్లేశం తల్లీ రెడ్డవేణి దేవవ్వ కుటంబ సభ్యులను,వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖమ్మం గణేష్ తాత ఖమ్మం వెంకటయ్య దశ దినకర్మ కు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా ఇటీవల మరణించిన మాజీ సర్పంచ్ గొట్టపర్తి రామ చంద్రం తల్లి గొట్టపర్తి లక్ష్మి మరణించగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# నిర్మల్ జిల్లా పంచాయతీ ఎన్నికల సంచలనం

## బిజెపి జయభేరి,కాంగ్రెస్, స్వతంత్రుల గట్టి పోటీ

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లాలో రెండవ విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురిచేశాయి.ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని తన స్థానిక బలాపికప అద్భుతంగా చాటుకుంది.అయితే,ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ కూడా పలు గ్రామాలను గెలుచుకుని తన ఉనికిని నిలుపుకుంది.మరోవైపు,పలు మండలాల్లో స్వతంత్ర అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చి విజయం సాధించడం ఈ ఎన్నికల్లో ప్రధానంశంగా నిలిచింది.దిలావర్‌పూర్ మండలంలో బీజేపీ ఆరు సర్పంచ్ స్థానాల్లో విజయం సా ధించి ఆధిపత్యం చూపింది.మాయాపూర్ సర్పంచ్‌గా రమ్య ప్రమోద్,సాంగ్వీ సర్పంచ్‌గా కుర్చీల ధర్మావ భూమేష్,గుండంపల్లి సర్పంచ్‌గా రమణారెడ్డి,లోలం గ్రామ సర్పంచ్‌గా సూర శ్రీలత,సిర్గాంపూర్ సర్పంచ్‌గా శేరు చందు,మడేగం సర్పంచ్‌గా మారుతి పటేల్,కాల్వ సర్పంచ్‌గా బ్యాగరి రోజా,దిలావర్‌పూర్ సర్పంచ్‌గా పాల్దె అక్షర అనిల్ గెలుపొందారు.కాల్వ తండాలో ప్రేమ్ సింగ్,బన్సపెల్లిలో గజ్జల మల్లేష్,సముందర్ పల్లి లో జంగం రాధిక స్వతంత్ర అభ్యర్థులుగా విజయం సాధించారు.



### లోకేశ్వరం మండలంలో మిశ్రమ ఫలితాలు,స్వతంత్రుల సత్తా..

లోకేశ్వరం మండలంలో ఫలితాలు మిశ్రమంగా నమోదయ్యాయి.ఇక్కడ స్వతంత్ర అభ్యర్థులు ఐదు స్థానాలు గెలిచి తమ పట్టు నిలుపుకున్నారు.బాబా పూర్‌లో ముత్యాల శ్రీవెదా,ఎడ్ దూర్ పొట్టి పెల్లిలో భోర్రోల చరణ్, బామినికేలో షాపురం రాణిరాజు,పంచగుడిలో మమత మామిడి భాస్కర్ రెడ్డి,అవర్గలో భుజంగరావు పటేల్ స్వతంత్రులుగా గెలిచారు.బీజేపీ అభ్యర్థులు ధర్మోరలో మామిడి సంజీవరెడ్డి,వట్టోలిలో నడిపి సాయన్న,కనకాపూర్‌లో సునీల్ షిండే,అబ్దుల్లాపూర్‌లో దడిగబోజ రెడ్డి విజయం సాధించారు.కాంగ్రెస్ పార్టీకి మన్మద్‌లో లతిత భోజన్న,లోకేశ్వరంలో కపిల్,రాజులలో నందగిరి శ్యామల ముత్త గౌడ్ విజయాలు దక్కాయి.అధికారి బీఆర్‌ఎస్ (టీఆర్‌ఎస్)పార్టీ గడచందాలో కరిపె శోభారాణి శ్యాంసుందర్ పిప్రిలో అనిత అశోక్ గెలిచారు.

### నిర్మల్ మండలంలో బీజేపీ ముందంజ..

నిర్మల్ మండలంలో బీజేపీ బలంగా కనిపించింది.మేడిపెల్లిలో చింతల పెల్లి ముత్తవ్వ,నీలాపేట్‌లో గొట్టం సుమలత,అనంతపేట్లో మదస్తు రాజేశ్వర్,ఎల్లపెల్లిలో మదస్తు భీమ్‌రావు చిట్యాల లో వెంకట్ రెడ్డి,బీజేపీ తరుపున గెలిచారు.కాంగ్రెస్ పార్టీకి వెంగపేట్ లో సాదం విజయ్ దక్కగా,లంగాడాపూర్‌లో ఖండూరి ప్రశాంత్,కొండాపూర్‌లో జక్కుల భాస్కర్ స్వతంత్రులుగా విజయం సాధించారు.కుంటాల మండలంలోనూ కాషాయ జెండా కుంటాల మండలంలో ఏకంగా ఏడు సర్పంచ్ స్థానాల్లో బీజేపీ గెలిచి తన ఆధిపత్యాన్ని నిరూపించుకుంది.లింబ బిలో అందుమూల సువాసిని,ఓలలో కట్ట రవి,సూర్యాపూర్‌లో రాజన్న, అండకంటి తండాలో జాదవ్ జ్యోతి,విట్టాపూర్ గ్రామం లో లింగురాం పటేల్,అంబుగామ్‌లో జాదవ్ శివాజీ ,కుంటలలో జక్కుల గజేందర్ బీజేపీ నుంచి విజయం సాధించారు.కాంగ్రెస్ పార్టీ అంబకంటిలో ముజ్జిగే రాణి,మెదన్‌పూర్‌లో కార్యం పద్మ,లింబకే లో సత్యం గిరీష్ సునందను గెలిపించుకుంది.టీఆర్‌ఎస్ పార్టీ కల్లూర్‌లో పెంట దశరథ్‌ను గెలుచుకోగా,దౌనెల్లిలో మెట్టు రాజు స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. మొత్తం ఫలితాలు విశ్లేషణ ప్రకారం,నిర్మల్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ అంచనాలకు మించి బలపడింది.అయితే,స్థానిక ఎన్నికల్లో వ్యక్తిగత బలం కీలకం కావడంతో కాంగ్రెస్,స్వతంత్ర అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలో విజయం.

## నిజాంసాగర్ మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నిజాంసాగర్ మండలంలో ఆదివారం రెండవ విడత ఎన్నికలు కొనసాగాయి. ఇందులో భాగంగా మండల వ్యా ప్తంగా సర్పంచులు వారి వారి స్థానాల్లో కొలువుదీరారు. గ్రా మాల వారీగా ఎన్నికైన సర్పంచుల వివరాలుఉన్నాయి. మంగ్లూర్ గ్రామ సర్పంచుగా బీజేపికి చెందిన నర్మల రాజు, గోర్గల్ పట్లోళ్ళ లక్ష్మీ టీఆర్ఎస్, మాగి గుర్రపు సుమిత్ర శ్రీనివాస్ స్వ తం త్ర్య అభ్యర్థి, ఒడ్డేపల్లి బొజ్జ అంజయ్య కాంగ్రెస్, జక్కాపూర సాతెల్లి పోచయ్య కాంగ్రెస, నర్సింగ్‌రావ్‌పల్లి అంజలీదేవి కాంగ్రెస్, వెల్గనూ ర్ సువర్ణ మోహన్‌గౌడ్ టీఆర్ఎస్, ఆరేపల్లి నందాస్ మోహన్ కాం గ్రెస్, అచ్చంపేట్ సంకు లక్ష్మ య్య కాంగ్రెస్, బ్రాహ్మణపల్లి గరెబోయిన చంద్రకళ వెంకటేశం టీఆర్ఎస్, మల్లూర్ అడ్డగల్ల శారద టీఆర్ఎస బంజపల్లి ఏలే సుగుణ కాంగ్రెస్‌లు సర్పంచులుగా గెలుపొందారు.

## మహ్మాద్‌నగర్‌లో ఎన్నికలు ప్రశాంతం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మహ్మాద్‌నగర్ మండలంలో ఆదివారం రెండవ విడత సర్పంచు ఎన్నికలు జరిగాయి. ఇందులో భాగంగా ఆయా గ్రామాల సర్పంచులు కొలువుదీరారు. వీరిలో దూప్‌సింగ్‌తాండాలో సర్పంచుగా కడావత్ శ్రీనివాస్ టీఆర్ఎస్ గెలుపొందగా గున్కుల్ గంగి రమేష్‌యాదవ్ కాంగ్రెస్, ముగ్దుంపూర్ సుమయాబేగం కాంగ్రెస్, హసన్‌పల్లి బోయిని హరీన్‌కుమార్ కాంగ్రెస్, కొమలంచ బండారి లక్ష్మీ నాగభూషణం కాంగ్రెస్, మహ్మాద్‌నగర్ దఫేదర్ బాలమణి టీఆర్ఎస్, బూర్గుల్ గజ్జెల జీవన్ స్వతంత్ర్య అభ్యర్థి, గిర్నితాండా మారోనిబాయి కాంగ్రెస్, గాలీపూర్ గోరుగంటి సాయికిరణ్ కాంగ్రెస్, సింగితం రఫియొద్దీన్ కాంగ్రెస్, నర్వ అనసూజ నర్సింలు కాంగ్రెస్, తుంకిపల్లి కుమ్మరి రాములు కాంగ్రెస్‌లు గెలుపొందారు.

## సేవ చేసే అవకాశం ఇవ్వండి : మీనా గణేష్



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** గ్రామప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి మారిపెద్ది మీనా గణేష్ కోరారు. ఆదివారం మండలం పల్లికొండ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు బొట్టు పెట్టి ఓటును అభ్యర్థించారు. పల్లికొండ సర్పంచ్‌గా గెలిపించే గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. యువత చదువుకునేందుకు లైబ్రరీ ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. మహిళలకు కావల్సిన అన్ని సౌకర్యాలే ఏర్పాటు చేస్తానని తెలిపారు. మహిళగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు యువకులు పాల్గొన్నారు.

## మెస్సీ పర్యటనకు సింగరేణి నిధులు వాడటం దారుణం

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

**ప్రజాపక్షం / మంచిర్యాల :** ఫుట్ బాల్ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఉప్పల్ స్టేడియంలో చేసిన ఏర్పాట్లకు సింగరేణి నిధులు వినియోగించడాన్ని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి తీవ్రంగా ఖండించారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సింగరేణి కార్మికులు కష్టపడి సంస్థకు లాభాలు తెచ్చి పెడితే, రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రాంతానికి సంబంధం లేని కార్యక్రమాలకు నిధులు ఖర్చు చేయడం సరికాదన్నారు. మెస్సీ పర్యటనను స్వాగతిస్తున్నామని, కానీ సింగరేణి నిధులు దుర్వినియోగం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన 200 గజాల స్థలం హామీ ఏమైందని ప్రశ్నించారు. నిధులు పక్కదారి పడుతుంటే జిల్లాలోని ముగ్గురు ఎంఎల్‌ఎలు ఏం చేస్తున్నారని నిలదీశారు. ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో అన్ని డివిజన్లలో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో నాయకులు పురుషోత్తం జాజు, గాజుల ముఖేష్ గౌడ్, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, బింగి ప్రవీణ్, రావణవేణి శ్రీనివాస్, రాకేష్ రెన్వ, మద్ది సుమన్, చిరంజీవి, ఆకుల నరేందర్, బద్రి శ్రీకాంత్, మాడిశెట్టి మహేష్, తిరుపతి పాల్గొన్నారు.

## కార్మికులపై యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలి

### ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సింగరేణి యాజమాన్యం కార్మికులపై అవలంబిస్తున్న మొండి వైఖరిని విడనాడాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్ లో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి అభివృద్ధి కోసమే ప్రతి ఉద్యోగి పాటు పడతాడని, అధికారులు సక్రమంగా విధులు నిర్వర్తిస్తూ గుణాత్మకమైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. అధికారుల అలసత్వం వల్ల కార్మికులు సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఎంతో కాలంగా పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అసమర్థ గుర్తింపు సంఘం కారణంగా కార్మికులు కొత్త హక్కులు సాధించకపోగా, ఉన్న హక్కులు కోల్పోతున్నారని విమర్శించారు. మెడికల్ బోర్డు జాప్యం, 150 మస్టర్ల సర్క్యులర్, ట్రాన్స్ఫర్ పాలసీ వంటి నిర్ణయాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. పంచాయితీ ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి ఆన్ డ్యూటీ మంజూరు చేయాలని కోరారు. సొంత ఇల్లు, పెరిక్స్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ, సంక్షేమ పథకాల అమలు వంటి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో ఐఎన్‌టియుసి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్ కలవేణ శ్యామ్, జనరల్ సెక్రటరీ రవీంద్ర రెడ్డి, గరిగె స్వామి, భీమ్ రావ్, చందు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లు సాధించి తీరుతాం

**ప్రజాపక్షం / మంచిర్యాల :** బిసి రిజర్వేషన్లు సాధించి తీరుతామని, సాయి ఈశ్వర చారి కుటుంబానికి న్యాయం చేయాలని బిసి విద్యార్థి జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు చేరాల వంశీ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో బిసి విద్యార్థి జెఏసి, వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సాయి ఈశ్వర చారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, రెండు కోట్ల రూపాయల ఆర్థిక సాయం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. రానున్న పార్లమెంట్ శీతకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం బిసి బిల్లును ప్రవేశపెట్టి రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో చేర్చాలన్నారు. అది జరగని పక్షంలో ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రైవేట్ బిల్లు పెట్టాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, లేనిపక్షంలో బిసి ప్రజాప్రతినిధులు రాజీనామా చేసి ఉద్యమంలోకి రావాలని హెచ్చరించారు. పేద విద్యార్థుల కోసం పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్లను వెంటనే విడుదల చేయాలని కోరారు.సమావేశంలో టివియువి, టివిఎస్, టిఎస్‌పి, బిసి, విద్యార్థి సంఘం, టిపివిఎస్, బిసి ఎఎస్ఎఫ్ నాయకులు అన్వేష్, విష్ణు, రవివర్మ, స్వామి, రాజు, నరేష్, హరీష్ పాల్గొన్నారు.



## అండర్ టన్నెల్ పనులను పరిశీలించిన సర్పంచ్



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండలంలోని సింగాపూర్ గ్రామం సమీపంలో రూ.35 లక్షలతో జరుగుతున్న డి28 కాలువ అండర్ టన్నెల్ పనులను రాజురా సర్పంచ్ చేగంటి మల్లేష్ యాదవ్ తో పాటు ఆయా గ్రామాల రైతులు పరిశీలించారు.పనులు త్వరితగతిగా పూర్తి కావాలని అధికారులతో చర్చించారు పనులు త్వరితగతిగా పూర్తి కావాలని అధికారులతో చర్చించారు.త్వరగా పనులు పూర్తయితే ఈ కాలువ ద్వారా మండలంలోని రాజురా,సింగపూర్,మందపెల్లి,పెంబి తదితర గ్రామాలకు సాగునీరు అందుతుందని రైతులు పేర్కొన్నారు. రైతులు నిరటి చిలుకలయ్య,గాజర్ల భూమన్న,దావుల ముత్యం,లింగాల అంజన్న,కోమురేష్ ఉన్నారు.

## భారీ మెజారిటీతో విజయం సాధిస్తాం

**ప్రజాపక్షం / తిర్యాణి :** తిర్యాణి గ్రామపంచాయతీలో ఓటర్లు తమకు సానుకూలంగా ఉన్నారని, భారీ మెజారిటీతో విజయం సాధిస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నైతం రామచందర్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం తిర్యాణిలో ఆయన పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామన్నారు.

